# 17. రుద్రపశుపతి నాయనారు

యజుర్వేదంలో దేవుని తలమానికంగా భావించబడే ఏడుకాండములున్నాయి. మధ్యకాండ శ్రీరుద్రం. దాని పఠనం అందరినీ పునీతులను చేస్తుంది. పరమాత్ముని వివిధ అవతారాలను వర్ణిస్తుంది. నదిలోనుంచొని ఈ పవిత్ర రుద్రాన్ని వల్లెవేస్తే అది మహిమాన్వితమని భక్తునికి మోక్ష ప్రాప్తి లభిస్తుందని ప్రతీతి.

రుద్రపశుపతినాయనారు పరమశివుని అచంచలభక్తుడు. శ్రీరుద్రం సాధన కుపక్రమించాడు. నదిలో కంఠం వరకు నించొని అత్యంత శ్రద్ధతో ప్రొద్దున, మధ్యాహ్నం, సాయంకాలంలలో అత్యంత శ్రద్ధతో వల్లెవేశేవాడు. తత్ఫలితం శివుడు అతనికి మోక్షాన్ని అనుగ్రహించాడు.

****